క్లుప్తంగా

పండ్ల తోటల పెంపకందార్లకు ప్రోత్సాహం



పండ్ల తోటలను పరిశీలిస్తున్న డీవీఓ సిద్ధలింగప్పమూర్తి

మద్దికెర: పండ్ల తోటలు పెంచుకునే రైతులకు ఉద్యానవన శాఖ ప్రోత్సాహాన్ని అందిస్తుందని జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ సిద్ధలింగప్పమూర్తి అన్నారు. శనివారం మండలంలోని బసినేపల్లి, పెరవలి, మద్దికర గ్రామాల పరిధిలోని పండ్ల తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది 81 మంది రైతులు 225 ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేసేందుకు ముందుకు రావడం సంతోషకర మన్నారు. తోటల నిర్వహణ ఖర్చులు ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఆయన వెంట ఏపీఓ రవీంద్రనాథ్ ఉన్నారు.

సకాలంలో రుణాలు

మద్దికెర: మహిళలు ఆర్థికాభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తోందని వైకేపీ ఏపీఎం మధుబాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని బసినే పల్లి గ్రామంలో స్త్రీనిధి పథకంపై అవగాహన కల్పించి వారి చేత రూ.55 వేలు కట్టించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా నిలదొక్కుకోవడమే గాకుండా ఇతరులను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో సీసీ చంద్రకళ,వీఓఏ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే ప్రమాదాల నివారణ

ఆలూరురూరల్:జాగ్రత్తలు పాటించడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చని ఆలూరు విద్యుద్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగేంద్ర ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు వర్షా కాలంలో ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు. వర్త్ కనెక్షన్, వైరింగ్ లూజు లేకుండా చూసుకోవాలన్నారు. నాణ్యమైన వైరు, లైట్లు, స్విచ్‌లు వేసుకోవాలన్నారు. పొలాల్లో విద్యుత్ తీగలు తెగిపడినా, విద్యుత్ మోటార్ ఫీజులో సమస్యలు వచ్చినా సంబంధిత లైన్‌మెన్, ఏఈ, డీఈఈలను ఫోన్ చేయాలన్నారు. లేదా 1912కు కాల్ చేయాలన్నారు. తడి చేతులు, నీటిలో నిలబడి స్విచ్‌లు ఆన్ చేయరాదని, పంట పొలాలను నాశనం చేస్తున్న జంతువుల నుంచి రక్షణ కోసం కంచెకు విద్యుత్ సరఫరా చేయరాదని సూచించారు.

హొళగుంద హైస్కూల్ తనిఖీ



జిల్లా విద్యా శాఖ ఏడీకి సమస్యలను విన్నవిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

హొళగుంద: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం డీఈఓ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ శామ్యూల్‌పాల్ తనిఖీ చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఆయనకు ఏఐఎస్ఎఫ్,టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సతీష్‌కుమార్, మల్లికార్జున, తిక్కస్వామి, సురేశ్‌శెట్టి తదితరులు ఆయనకు వినతి పత్రం అందజేశా రు.స్పందించిన ఏడీ.. జిల్లా కలెక్టర్ దృష్టికి తీ సుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

'జగనన్న గోరుముద్ద' తనిఖీ

హాలహర్వి: మండలంలోని గూళ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని శనివారం ఎంఈఓ-1 ఈరన్న, ఎంఈఓ-2 శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. భోజనాన్ని రుచి చూశారు.ఈ సందర్భంగా వారు బయోమెట్రిక్ విధానం, కొత్త అడ్మిషన్లపై హెచ్ఎంగోపీని అడిగి తెలుసుకున్నారు.

ఆలూరులో మోస్తరు వర్షం

ఆలూరు రూరల్: నైరుతి రుత పవనాలు ప్రభావం కారణంగా శనివారం ఆలూరులో ఓ మోస్తరు వర్షం కురిసింది. ఖరీఫ్ ప్రారంభం నుంచి వర్షాలు లేక పంటలు సాగు చేసిన రైతులకు ఈ వర్షంతో కొంత ఉపశమనం కలి గింది. ఆలూరు మండలంలో మూడు వారాల క్రితమే రైతులు పత్తి, వేరుశనగ తదితర పంటలు సాగు చేశారు. శనివారం కురిసిన చిన్నపాటి వర్షం మొక్కలకు జీవం పోసింది.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎమ్మిగనూరు రూరల్: వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ శనివారం సెర్ప్ సీఈఓ ఏఎండీ ఇంతియాజ్‌కు ఏపీవీఓఏ యూనియన్ జిల్లా అధ్యక్షులు బసవరాజు వినతి పత్రం అందజేశారు. సీఈఓను కలిసిన వారిలో యూనియన్ జిల్లా కోశాధికారి పద్మావతి, గౌరవ అధ్యక్షులు మద్దిలేటి, గౌరవ సలహాదారుడు రామలింగప్ప, ఉపాధ్యక్షులు రవికుమార్, సహాయ కార్యదర్శి విజయభాస్కర్, మిన్నెల్ల, తిక్కన్న ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

ఆస్పరి: ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని సీపీఐ నాయకులు తిమ్మయ్య, నాగేంద్రయ్య, విరుపాక్షి, క్రిష్ణమూర్తి, ఉరుకుందప్ప, పులికొండ శనివారం తహసీల్దార్ కుమారస్వామి, ఎస్ఐ వరప్రసాద్‌కు వినతి పత్రం ఇచ్చారు. వెంగళాయిదొడ్డి చెరువు, పుప్పాలదొడ్డి వంకల్లో రాత్రింబవళ్లు ట్రాక్టర్లతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, అడ్డుకోబోయిన రైతులను బెదిరిస్తున్నారని వారు ఫిర్యాదు చేశారు.

- పండుగలా జగనన్న సురక్ష సదస్సులు
- వివిధ ధ్రువపత్రాలు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు

ఇంటి వద్దకే ధ్రువపత్రాలు

ఏ చిన్న సర్టిఫికెట్ కావాలన్నా మండల కార్యాలయాలకు పరుగులు తీయాల్సి వచ్చేది. దరఖాస్తు చేసుకున్నా రోజుల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. ఒక్కోసారి సర్టిఫికెట్ సరైన సమయంలో అందక పలువురు ప్రభుత్వ ఫలాలు కోల్పోయిన సందర్భాలూ ఉన్నాయి. ఇలా ఇంకెవరూ ఇబ్బంది పడకూడదనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భావించారు. అందుకు జగనన్న సురక్ష సదస్సులు ఏర్పాటు చేసి అవసరమైన ప్రతి ధ్రువపత్రాన్ని గ్రామాలకే వెళ్లి ఇవ్వాలని నిర్ణయించారు. అందులో భాగంగా శనివారం పత్తికొండ, ఎమ్మిగనూరు, ఆలూరు నియోజకవర్గాల్లో పండగ వాతావరణం నెలకొంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామాలకు వెళ్లి దరఖాస్తుదారులకు అవసరమైన ధ్రువపత్రాలు అందజేశారు.

పత్తికొండ రూరల్/తుగ్గలి/మద్దికెర/వెల్దుర్తి/కృష్ణగిరి: పేదల సంక్షేమానికి మరింత భరోసా కల్పించేందుకే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. శనివారం పత్తికొండ మండలంలోని హోసూరు, తుగ్గలి మండలంలోని కడమకుంట్ల, బొందిబడుగల, మద్దికెర మండలం బసినేపల్లి గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో ఆమె పాల్గొని ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా సచివాలయాల ద్వారా 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందించనున్నట్లు చెప్పారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే వెల్దుర్తి మండలంలోని గోవర్ధనగిరిలో ఎస్సీ కార్పొరేషన్ జిల్లా ఈడీ శ్రీనివాసకుమార్, కర్నూలు డీఎల్‌పీఓ బాలకృష్ణారెడ్డి, కృష్ణగిరి మండలంలోని కంబాలపాడు, లక్కసాగరం గ్రామాల్లో ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

ఆలూరు/హాలహర్వి/చిప్పగిరి/హొళగుంద/ఆస్పరి: సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆలూరు జెడ్పీటీసీ ఏరూరు శేఖర్, ఎంపీపీ అల్లబకాష్ అన్నారు. శనివారం ఆలూరులోని రెండ సచివాలయం, హాలహర్వి మండలంలోని అర్ధగేరి, గూళ్యం, చిప్పగిరి మండలంలోని రామదుర్గం, నగరదోణ, హొళగుంద మండలంలోని ఇంగళదహాళ్, ఆస్పరి మండలంలోని ఆస్పరి, యాటకల్లు గ్రామాల్లో జగనన్న సురక్ష సదస్సులు నిర్వహించి అధికారులు, ప్రజాప్రతినిధులు అవసరమైన ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

ఎమ్మిగనూరుటౌన్/నందవరం/గోనెగండ్ల: ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సేవలు ప్రజలకు సేవలు మరింత చేరువ అయ్యాయని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జగనన్న సురక్ష సదస్సులు శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని మల్లారి వీధి, నందవరం మండలంలోని మాచాపురం, గురజాల, గోనెగండ్ల మండలంలోని పుట్టపాశం, వేముగోడు గ్రామాల్లో నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై వివిధ రకాల ధ్రువపత్రాలను అవసరమైన వారికి అందజేశారు. ఎమ్మిగనూరు సదస్సులో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు, ఆయా వార్డు కౌన్సిలర్లు స్వాతి, కామర్తి నాగేషప్ప, అంపమ్మ, పుట్టపాశం, వేముగోడు గ్రామాల సదస్సులో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వరలక్ష్మి, ఏడీఏ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.



మద్దికెర మండలం బసినేపల్లిలో ధ్రువపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవి



ఎమ్మిగనూరులో విద్యార్థినికి సర్టిఫికెట్ అందజేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి



కంబాలపాడులో సర్టిఫికెట్ అందజేస్తున్న ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి



ప్రత్యేక బ్యాడ్జీలతో ఆకట్టుకున్న వలంటీర్లు



ఆస్పరిలో సర్టిఫికెట్ పంపిణీ చేస్తున్న తహసీల్దార్ కుమారస్వామి



చిప్పగిరి మండలంలో ధ్రువపత్రం అందిస్తున్న అధికారులు

సంతోషంగా ఉంది



చేయూత పథకం కోసం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరమైంది. దానికోసం ఎంత ఇబ్బంది పడాల్సివస్తుందో అనుకున్నా. జగనన్న సురక్ష కింద నాకు కుల,, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్ ఇచ్చారు. ఇంత సులువగా సర్టిఫికెట్లు సంతోషంగా ఉంది.

– కొడిగంటి లక్ష్మీదేవి, 1వ వార్డు, ఎమ్మిగనూరు

పైసా ఖర్చు కాలేదు



జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో బాగుంది. నేను, నాభార్య కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నాం. నాలుగు రోజుల్లోనే పైసా ఖర్చు లేకుండా అందజేశారు. గతంలో రెవెన్యూ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. జగన న్న సురక్ష కార్యక్రమం మాలాంటోళ్లకు చాలా ఉపయోగం.

– బైరి రాజేంద్ర, మాచాపురం

అన్నదాతకు వెన్నుదన్నుగా ఆర్బీకేలు

కృష్ణగిరి: గ్రామాలలో ఆర్బీకేలను ఏర్పాటు చేసి రైతులకు ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచిందని ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కంబాలపాడు గ్రామంలో ప్రారంభానికి సిద్ధం చేస్తున్న రైతు భరోసా కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఆర్బీకేల ద్వారా విత్తు నుంచి విక్రయం వరకు అన్ని సేవలు అందిస్తూ అన్నదాతకు భరోసా ఇస్తుందన్నారు. ఈనెల 6న ఈ కేంద్రాన్ని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రారంభించనున్నారన్నారు. అనంతరం ఎస్సీ హాస్టల్ భవనాన్ని పరిశీలించారు. భవనంలోని చాలా గదులు పెచ్చులూడుతున్నాయని వార్డెన్ వెంకటేశ్వర్లు ఎంపీపీ దృష్టికి తీసుకురాగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈయన వెంట ఎంపీడీఓ విశ్వమోహన్, పీఆర్ ఏఈ అబ్దుల్‌వహీద్, ఏఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం

పత్తికొండ రూరల్: స్థానిక చక్రాళ్ల రోడ్డులోని ఫక్కుమియ్యావలి స్వామి ఉరుసు మహోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్వామివారి గ్రామోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారిని గుర్రంపై ఊరేగిస్తూ యువత సందడి చేశారు. పలువురు భక్తులు స్వామివారికి కానుకలు సమర్పించుకున్నారు.



స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు

ఘనంగా వైద్యుల దినోత్సవం

ఎమ్మిగనూరుటౌన్/రూరల్: వైద్యుల దినోత్సవాన్ని శనివారం వైద్యులు ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ మైత్రేయి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే కెమిస్ట్ భవన్‌లో వైద్యులు ఈశ్వర్‌రెడ్డి, గౌడప్పగౌడ్, మాలకొండయ్య, నవీన్‌కుమార్, మనోజ్, శిల్ప, చంద్రకాంత్, నాగరాజకుమారి తదితరులు వేడుకలు నిర్వహించుకున్నారు.

వెల్దుర్తి: స్థానిక సీహెచ్‌సీలో సూపరింటెండెంట్ బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన భారతరత్న బిరుదాంకితుడు స్వర్గీయ డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ (బిసి రాయ్) చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వేడుకల్లో ఆసుపత్రి వైద్యులు అలీసాహెబ్, రాజేంద్రనాయక్, లాలు ప్రసాద్ యాదవ్, హోమియో వైద్యులు భారతీదేవి, పీజీ వైద్యులు వినయ్, నివేదిత, షర్మిల, ఫార్మాసిస్టులు కృష్ణమూర్తి, స్వర్ణలత, సామాజిక కార్యకర్త జోన్‌కు చెందిన పి.మొహమ్మద్ రఫి పాల్గొన్నారు.



ఎమ్మిగనూరు ఆసుపత్రిలో కేక్ కట్ చేస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ మైత్రేయి



వెల్దుర్తి సీహెచ్‌సీలో డాక్టర్ బీసీ రాయ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైద్యులు

సంక్షిప్తం

నెరణికిలో దొంగల బెడద

హొళగుంద: మండల పరిధిలోని నెరణికి గ్రామంలో దొంగల బెడద ఉన్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పొలాల్లో స్టార్టర్ బాక్సులు, ఇతర సామగ్రితో పాటు గ్రామంలో బైకులు ఎత్తుకెళ్తున్నట్లు పేర్కొంటున్నారు. పోలీసులు నిఘా ఉంచి దొంగలను అరెస్ట్ చేయాలని కోరుతున్నారు.

దళారులను ఆశ్రయించొద్దు

హొళగుంద: వ్యవసాయ పొలాలు, గృహ విద్యుత్‌కు సంబంధించిన పనుల కోసం దళారులను ఆశ్రయించొద్దని ట్రాన్స్‌కో ఏఈ ఓబులమ్మ సూచించారు. శనివారం ఆమె మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు డీడీలు కట్టిన రైతులు నేరుగా తనను సంప్రదించాలని సూచించారు.

పాదయాత్రకు మద్దతు

ఆలూరు: వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే మంచి బుద్ధిని ప్రభుత్వాలకు ప్రసాదించాలని కోరుతూ అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణ నుంచి ఉత్తర ప్రదేశ్‌లో కొలువుదీరిన కాశీవిశ్వేశ్వరుడి వద్దకు తలపెట్టిన పాదయాత్రకు అనంతపురం జిల్లా ప్రజాప్రతినిధులు శనివారం మద్దతు తెలిపారు. అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, ఏడీసీసీ మాజీ చైర్మన్ రామాంజనేయులు, ఆలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ, పీఆర్ వింగ్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు చిప్పగిరి జెడ్పీటీసీ విరుపాక్షి తదితరులు మద్దతు ప్రకటించారు.

నిర్ణయించిన డబ్బు మాత్రమే చెల్లించండి


హొళగుంద: ఎల్లార్తి శేక్షావలి, షాషావలి దర్గాలకు వచ్చే భక్తులు వక్ఫ్‌బోర్డు అధికారులు నిర్ణయించిన ధరల ప్రకారం టోకన్లు తీసుకుని పూజలు నిర్వహించుకోవాలని దర్గా ఈఓ అబ్దుల్ రహిమాన్ తెలిపారు. శనివారం ఆయన దర్గాలో మంగలి, కసాయి తదితరులతో మాట్లాడారు. వక్ఫ్‌బోర్డు నిర్ణయించిన ధరలు కాకుండా ఎక్కువ మొత్తంలో భక్తుల నుంచి తీసుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాధ్యతల స్వీకరణ

ఆలూరు: జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి బదిలీపై ఇచ్చిన రామాంజనేయులు ఆలూరు తహసీల్దార్‌గా శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్ విజయ్‌కుమార్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు.

వాల్మీకి రామాలయం ధర్మకర్తగా పీఎస్ఎల్ క్రిష్ణ

పత్తికొండ రూరల్: స్థానిక వాల్మీకి రామాలయం ధర్మకర్తగా పీఎస్ఎల్ క్రిష్ణ, కార్యదర్శిగా బి.రామక్రిష్ణలను ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఆస్పరి రామచంద్ర, ముద్దన్న, సభ్యులుగా రంగన్న, కోసిగి రాజు, చిన్న, రాము, నాగేష్‌లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు సోమశేఖర్, వీఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆస్పరి నరేంద్ర, మాజీ ధర్మకర్త శివశంకర్‌నాయుడు పాల్గొన్నారు.



వాల్మీకి రామాలయం నూతన కార్యవర్గ సభ్యులు

మధ్యాహ్న భోజనం రుచిగా వండాలి

ఎమ్మిగనూరు టౌన్: పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనం రుచిగా ఉండాలని ఎంఈఓ 2 మధుసూదన్‌రాజు వంట ఏజెన్సీ వారికి సూచించారు. శనివారం పట్టణంలోని ఉర్దూ, ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు.



భోజనం రుచి చూస్తున్న ఎంఈఓ



మద్దికెర మండలం పెరవలిలో లక్ష్మమ్మకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ మహాలక్ష్మి



ఆలూరులో తెల్లవారు జామున తిక్కమ్మకు వితంతు పింఛన్ అందిస్తున్న వలంటీర్ మహేష్



నందవరం మండలం కనకవీడులో పెద్దచిన్నయ్యకు వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న వలంటీర్ కేశరం

ఠంచన్‌గా పింఛన్

తుగ్గలి: ఒకటో తేదీ వచ్చింది. పల్లెల్లో పింఛన్ల పంపిణీ మొదలైంది. శనివారం ఉదయాన్నే వలంటీర్లు వైఎస్సార్ పింఛన్ కానుక అందజేశారు. మండలంలో 7,561 మంది పింఛన్‌దారులకు రూ.2,10,08,500 మంజూరైంది. తొలి రోజు సాయంత్రం 6 గంటలకు 6,396 మందికి(84.59శాతం) పింఛన్ సొమ్ము పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ సావిత్రి తెలిపారు.

మద్దికెర: వలంటీర్లు శనివారం తెల్లవారక ముందే లబ్ధిదాఉల ఇళ్ల తలుపుతట్టి పింఛన్ అందించారు. మండలంలో 4,698 పింఛన్లు ఉండగా 89 శాతం పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి తెలిపారు.

ఆలూరు రూరల్: మండలంలోని 17 గ్రామ సచివాలయాల పరిధిలో వలంటీర్లు తెల్లావారకముందే ఇంటి తలుపుతట్టి పింఛన్ నగదు అందజేశారు. దీంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలో 5,990 మంది పింఛన్‌దారులు ఉన్నారు. మొదటి రోజు 85 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయినట్లు ఎంపీడీఓ అల్లబకాష్ తెలిపారు.

ఆస్పరి: మండలంలో శనివారం వలంటీర్లు లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. 71.24 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయినట్లు ఎంపీడీఓ రాణెమ్మ తెలిపారు. 7,055 మందికి పింఛన్‌దారులు ఉండగా 5122 మందికి పంపిణీ చేశామన్నారు. మిగతా వారికి ఒకటి, రెండు రోజులు పూర్తి చేస్తామన్నారు.

నందవరం: మండలంలో వలంటీర్లు శనివారం పింఛన్ల పంపిణీ చేపట్టారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ సొమ్మును అందజేశారు. మండలంలో 6,940 మంది పింఛన్‌దారులు ఉండగా 5,461(78.69 శాతం)మందికి పింఛన్ సొమ్ము అందజేసినట్లు ఎంపీడీఓ దశరథరామయ్య తెలిపారు. మిగిలిన వారికి రెండు రోజుల్లో పంపిణీ చేస్తామన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ఎమ్మిగనూరురూరల్: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఎర్రకోట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. సమస్యలేమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నాలుగేళ్లలో పొందిన ప్రభుత్వ లబ్ధిని వివరించి సంక్షేమ క్యాలెండర్‌ను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ గొల్ల కేశన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్‌మన్‌పై సర్పంచ్ దాడి

వెల్దుర్తి: గోవర్ధనగిరి గ్రామ సచివాలయంలో విధి నిర్వహణలో ఉన్న విద్యుత్ లైన్‌మన్ తిరుమలనాయుడుపై శనివారం అదే గ్రామ సర్పంచ్ ఎల్లరాముడు దాడి చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు వివరాలు.. మధ్యాహ్న సచివాలయంలోకి సర్పంచ్ దూసుకొచ్చి లైన్‌మన్‌ను పరుష పదజాలంతో దూషిస్తూ దాడిచేశాడు. ఏదైనా సమస్య ఉంటే ఫిర్యాదు చేసుకోమంటూ లైన్‌మెన్ చెబుతున్నా వినకుండా గ్రామంలో వీధిలైట్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నాడన్న కారణం చూపుతూ చెప్పు తీసి మరీ లైన్‌మెన్‌పై దాడి చేయబోయాడు. అక్కడే ఉన్న సచివాలయ సిబ్బంది వారించారు. విషయం తెలుసుకున్న విద్యుత్ ఏఈ రాఘవేంద్రప్రసాద్, వెల్దుర్తి, కృష్ణగిరి మండలాల విద్యుత్ సిబ్బంది బాధిత లైన్‌మెన్‌తో కలిసి వెల్దుర్తి పోలీసులను ఆశ్రయించారు. విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

నష్టపోయిన ప్రతి రైతుకూ బీమా పరిహారం

కృష్ణగిరి: పంట నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం బీమా పరిహారం అందిస్తుందని మండల వ్యవసాయ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ 2022 ఖరీఫ్‌లో వివిధ పంటలు సాగుచేసి నష్టపోయిన 19,450 మంది రైతులకు రూ.14.5కోట్లు బీమా కింద మంజూరైందన్నారు. ఈనెల 8న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పంటల బీమా పరిహారం రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారన్నారు. క్రాప్ ఇన్యూరెన్స్ జాబితాలను ఆయా గ్రామాల్లోని ఆర్బీకేల్లో ప్రదర్శించామని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే సోమవారం సాయంత్రంలోగా తెలియజేయాలని కోరారు. అలాగే ఈయేడాది పంటలు సాగుచేసే రైతులు తప్పకుండా ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు.

సబ్సిడీలను సద్వినియోగం చేసుకోండి

- సెర్ప్ సీఈఓ ఏఎండీ ఇంతియాజ్

ఆస్పరి: ప్రభుత్వ ఇచ్చే సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సెర్ప్ సీఈఓ ఏఎండీ ఇంతియాజ్ సూచించారు. శనివారం ఆస్పరి సమీపంలోని రామతీర్థంలో నిర్మించిన హార్టికల్చర్ కలెక్షన్ సెంటర్‌లో డీఆర్‌డీఏ- వైకేపీ ఆధ్వర్యంలో మండల రైతు ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు దేవేంద్ర అధ్యక్షతన మండల రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీఈఓ మాట్లాడుతూ పొదుపు మహిళలు, రైతుల పేదరికాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం సెర్ప్ సంస్థను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ ఇచ్చే సబ్సిడీలు, బ్యాంకు రుణాలను తీసుకొని వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఆస్పరి మండలంలో జీన్స్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి పనులు ద్వారా పొలాల్లో ఫారం పండ్స్ ఏర్పాటు చేసుకున్నామని, వర్షపు నీరు గుంతల్లో నిలువ ఉంటుందని ఆనీటిని పైర్లుకు తడిపేందుకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అయిల్ ఇంజన్లును అందించాలని రైతులు సీఈఓను కోరాగా, స్పందించిన ఆయన అవసరమున్న రైతులకు సబ్సిడీ ద్వారా అయిల్ ఇంజన్లును కొనుగోలు చేసి ఇవ్వాలని ఏపీఎం రాఘవేంద్రను ఆదేశించారు. అనంతరం శంకరబండ, చిగిళి రైతు గ్రూపు సభ్యులకు రూ.2లక్షల చొప్పున, ఆస్పరి రైతులకు టార్పాలిన్లు, స్ప్రింక్లర్లు, స్ప్రే గన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్త్రీ నిధి ఎండీ నాంచారయ్య, సెర్ప్ ఎస్‌పీఎంయూ కేశవకుమార్, డీఆర్‌డీఏ ఏపీడీ శ్రీధర్‌రావు, డీపీఎం అబ్దుల్ రహిమాన్, డీపీఎం నరసమ్మ, ఏసీ నవీన్, హార్టికల్చర్ ఆఫీసర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.



ఆస్పరిలో మాట్లాడుతున్న సెర్ప్ సీఈఓ ఏఎండీ ఇంతియాజ్

ప్రజలకు అందుబాటులో రొయ్యలు, చేపలు

ఎమ్మిగనూరు రూరల్: మొబైల్ వాహనంలో ప్రజల ఇంటి వద్దకే చేపలు, రొయ్యలు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని సెర్ప్ సీఈఓ ఏఎండీ ఇంతియాజ్ తెలిపారు.శనివారం మండల పరిధిలోని బనవాసి గ్రామంలో ఫిష్ ఆంధ్రా షాప్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ బీఆర్ బసిరెడ్డి, తహసీల్దార్ కె.ఆంజనేయులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

చిప్పగిరి: తన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక తనపై అసత్య ఆరోపణలు చేయడం టీడీపీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోట్ల సుజాతమ్మకు తగదని ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ అన్నారు. శనివారం గుమ్మనూరులో ఆయన మాట్లాడుతూ తాను ఎవరిపై దాడికి ప్రయత్నించలేదన్నారు. కొందరు టీడీపీ నాయకులతో కుట్రలు చేయించి ప్రశాంతంగా ఉన్న చిప్పగిరి మండలంలో అల్లర్లు సృష్టించడానికి కోట్ల సుజాతమ్మ ప్రయత్నిస్తున్నారన్నారు. ఎన్ని కుట్రలు చేసినా ఆలూరు నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గుమ్మనూరు జయరామ్ గెలవడం ఖాయమన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రంగస్వామి, శ్రీధర్, రాజన్న, శేఖన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళలు

ఎమ్మిగనూరుటౌన్: ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి పూల బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.